www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 26 | మంగళవారం | 07.05.2024



# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..

- సంక్షేమ పథకాలకు మంగళం
- దేవుడి పేరుతో ఓట్లడిగే వాళ్లకి బుద్ధి చెప్పాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

బచ్చన్నపేట, మన చౌరాస్తా : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ పిలుపునిచ్చారు. మండలంలోని శ్రీనిధి గార్డెన్ లో సోమవారం నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే విధంగా పంటలు పండాయన్నారు. పచ్చని మాగాని గల తెలంగాణ మళ్లీ కరువు దుర్భర పరిస్థితులలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాలకులు మాత్రం తమకేం పట్టనట్లుగా ఉన్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీ మాయమాటలతో మోసం చేసిన కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ భువనగిపి ఎంపీగా తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. టీఆర్ఎస్ హయాంలో అన్ని అనుభవించి స్వార్థంతో కొంతమంది పార్టీని వీడుతున్నారని, వారి వల్ల బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదన్నారు. కాంగ్రెస్ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరాకు రూ.10 వేల సాయం, కౌలు రైతులకు ఇస్తామని, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పింఛన్లు రూ.4 వేలకు పెంపు, మహిళలకు ప్రతినెల రూ.2500 వంటి హామీలిచ్చి మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం దూడల కనకయ్యగౌడ్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమాణరెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగెం చంద్రారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం గంగం సతీష్ రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ షబ్బీర్, ఎంపీటీసీ గుర్రాల లలిత నర్సిరెడ్డి, సిద్ధిరాములు, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## నేను మీవాడిని..

# పక్కా లోకల్

- స్థానికుడికే ఓటేయాలి
- బీజేపీ అభ్యర్థి అరూరి
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో కార్నర్ మీటింగ్

3 లో



## వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి

2



## ఈవీఎంలు, వీవీ ప్యాడ్ల కమిషనింగ్ కీలకం

- జనరల్ అబ్జర్వర్ స్వాగత్ రణ్వీర్

2



## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

- డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్

4

General News



# ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**జనగామ, మన చౌరాస్తా:** జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం, కొడకండ్ల మండలంలోని మొండ్రాయి, పాకాల, నరసింగాపురం పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, పాలకుర్తి మండలంలోని వావిలాల, మల్లంపల్లి, మంచుప్ల, ఎల్లరాయని తొర్రూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చిల్పూరు మండలంలోని పల్లగుట్ట, కృష్ణాజీగూడెం పీపీసీ కేంద్రాలు, ఘనపూర్ (స్టేషన్) మండలంలోని ఇప్పగూడెం కొనుగోలు కేంద్రం, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి సోమవారంవిజిట్ చేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కడా కూడా ధాన్యం తడవలేదని పేర్కొన్నారు. అకాల వర్షం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అనంతరం దేవరుప్పుల మండలంలోని అనంత రామ ఇండస్ట్రీస్ (మిల్లు)ను సందర్శించారు. అదనంగా హమాలీలను నియమించుకొని ఆలస్యం లేకుండా ధాన్యం బస్తాలను వెంటనే అన్లోడింగ్ చేయాలన్నారు. రోజువారీ సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అకాల వర్షం కారణంగా ధాన్యం తడిస్తే అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎం సీఎస్ ప్రసాద్, డీసీఓ రాజేందర్ రెడ్డి, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీ ప్యాడ్ల
# కమిషనింగ్ కీలకం

**జనగామ, మన చౌరాస్తా :** ఎన్నికల్లో ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ కీలకమని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఈవీఎం, వీవీ ప్యాట్ ల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియ ఎంతో కీలకమని పేర్కొన్నారు. కమిషనింగ్ చేసే ముందు ప్రతి ఈవీఎం, వీవీ ప్యాట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. బ్యాలెట్ యూనిట్లలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ ను సక్రమంగా అమర్చాలన్నారు. అదే విధంగా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లకు ట్యాగింగ్ చేసేటప్పుడు పోలింగ్ కేంద్రాల నంబర్లను జాగ్రత్తగా పరిశీలించి, సీల్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఘన్‌పూర్‌లో ఎన్నికల పరిశీలకుల తనిఖీ

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా:** ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రన్వీర్ చంద్ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలోని స్ట్రాంగ్ రూములు, ఈవీఎంల కమిషనింగ్, బ్యాలెట్ ఓటింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి, అసిస్టెంట్ ఎన్నికల అధికారి డీఎస్ వెంకన్న తాసిల్దార్లు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సరస్వతి డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్, రాజేష్ కుమార్ ఎన్నికల కమిషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# నష్టపోయిన పంటల పరిశీలన

**జనగామ, మన చౌరాస్తా:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘన్పూర్ మండలాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి, వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి తోటలు, వరి, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు వినోద్ కుమార్, కేఆర్ లత సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు. దాదాపు 619 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారు చేసి సమర్పించవలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



# వీరయ్యను కలిసిన దివ్యాంగులు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ కాబోయే చైర్మన్ ముత్తినేని వీరయ్యను జనగామ జిల్లా టీఆర్ వీఎస్ (తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు పి.అమరేశ్వర్, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టి కిషన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడగం ఆంజనేయులు, రాష్ట్ర కో కన్వీనర్ దామెర రమేష్, రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య, నకిర్త మల్లేష్, సురేశ్ రెడ్డి, స్వరూప, వెంగిలి నాగేష్ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు బయల్దేరిన నాయకులు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మద్దతుగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు బచ్చన్నపేట మండల బీజేపీ అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి భారీగా బీజేపీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ మరోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయవలసిన సంకల్పంతో ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. బూర నర్సయ్య గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నవీన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ గద్ద రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, రాంబాబు, రాజశేఖర్, సాయి, రమేష్, భాస్కర్, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



## ఎకరాకు నీళ్లు ఇవ్వని నువ్వు

# దేవాదుల సృష్టికర్తవా ?

### కడియం శ్రీహరిపై పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైర్



**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** నియోజకవర్గంలో ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వని నువ్వు దేవాదుల సృష్టికర్తవా అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కడియం శ్రీహరిని ప్రశ్నించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం వరంగల్ పార్లమెంటరీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నీతి, నిజాయితీ అంటూ గొప్పలు చెప్పే నువ్వు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికల్లో మళ్లీ గెలవాలని శ్రీహరికి సవాలు విసిరారు. డిప్యూటీ సీఎంగా, మంత్రిగా, ఎమ్మెల్సీగా అభివృద్ధిని విస్మరించిన నువ్వు నియోజకవర్గ అభివృద్ధికే కాంగ్రెస్ లో చేరాననడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గులాబీ జెండాకు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్న స్టేషన్ ఘన్ పూర్ కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ కు భారీ మెజార్టీ అందించాలని పిలుపునిచ్చారు.

#### ఇద్దరూ ఇద్దరే.. : మాజీ ఎమ్మెల్యే రాజయ్య

తండ్రి కులాన్ని దోచుకుంటే, కూతురు మతాన్ని దోచుకుందని ఆరోపించారు. నమ్మించి మోసం చేసే నయవంచకుడు, జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మరణానికి కడియం శ్రీహరి చేసిన మానసిక వేధనకే కారణమని రాజయ్య ఆరోపించారు. ఎన్టీఆర్, చంద్రబాబు, కెసిఆర్లను నమ్మించి మోసం చేసిన కాలాంతకుడు కడియం శ్రీహరి అని రాజయ్య పరుష పదజాలంతో ధ్వజమెత్తారు. మూడు నెలల్లో మధ్యంతర ఎన్నికలు వస్తాయని గెలుపు తనదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. వంద పడకల ఆసుపత్రి, మున్సిపాలిటీ, ఫైర్ స్టేషన్ ను అడ్డుకున్న అభివృద్ధి నిరోధకుడు కడియం అని ధ్వజమెత్తారు. కడియం కుటుంబం అంతం టిఆర్ఎస్ పంతం అన్నట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కుటుంబానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎడవల్లి కృష్ణారెడ్డి, ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, నరసింహారెడ్డి, జనగామ యాదగిరి, బంగ్లా శీను, కనకం గణేష్, తాటికొండ సురేష్ కుమార్, మహేందర్ రెడ్డి, మాలోత్ రమేష్ నాయక్, ఉద్యమారి రాజ్ కుమార్, సోమిరెడ్డి, ప్రసాద్, మల్లేశం, రవీందర్, చుక్కయ్య, రాములు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం లిటి ఫ్లవర్స్ హై స్కూల్ సమీపంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ రాజయ్య ప్రారంభించారు.

---

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**జనగామ, మన చౌరాస్తా:** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం జనగామ పట్టణంలోని 6 వార్డులో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉద్యమ నాయకురాలు గంగాభవాని, వార్డు అధ్యక్షుడు ఆంజనేయులు, భిక్షపతి, కొత్తపల్లి వెంకన్న, ప్రణయదుర్గ, జ్యోతి, చంద్రకళ పాల్గొన్నారు.



---

# భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

- **సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**



**జనగామ, మన చౌరాస్తా :** భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురవేయాలంటే భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ. జహంగీర్ ను గెలిపించాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. సోమవారం జనగామ మండలంలోని పెద్దపహాడ్, గోపిరాజుపల్లి గ్రామాల్లో జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం, ఉపాధి హామీ పని ప్రదేశాలలో ఉపాధి కూలీలను కలుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తీసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశపెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే బీజేపీ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే సిఎఎ, పౌరసత్వ రద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయీకరణ, ఇ.డి, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకోవడం, మేధావులను జైల్లల్లో పెట్టడం లాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందన్నారు. నిజాయితీగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే సీపీఎంను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, పరుశురాములు, కరుణాకర్, నర్సింహా, యాదగిరి, గట్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

---



# నేను పక్కా లోకల్

### బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా:** నాది గుంటూరు కాదు.. కరీంనగర్ అసలే కాదు... నేను పక్కా లోకల్ అందుకే స్థానికుడిని ఎంపీగా గెలిపించాలని బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ, ఇప్పగూడెం, శివుని పెల్లి గ్రామాల్లో సోమవారం కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్థానికేతరుడైన కడియం శ్రీహరి 40 ఏళ్లు వివిధ హోదాల్లో అధికారాన్ని అనుభవించిన అధికార దాహం తీరక స్థానికేతరురాలైన తన కూతురు కోసం కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలోని దళితులకు తీరని అన్యాయం చేశాడు అన్నారు. గుంటూరుకు చెందిన కడియం కావ్య, కరీంనగర్ కు చెందిన మారేపల్లి సుధీర్ కుమార్ స్థానికేతరులని స్థానికుడినైన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎంపీగా గెలిస్తే టెక్స్టైల్ పార్క్, మామునూరు విమానాశ్రయం, యువతకు ఉపాధి కల్పనతో పాటు వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తానని అన్నారు. దేశాన్ని ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో అవినీతి, బోఫోర్స్, బాంబుల మోత ఉంటే 10 ఏళ్ల మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి సాధించింది అన్నారు. దేశం భద్రత కోసం నరేంద్ర మోడీని మరో మారు ప్రధాని చేసేందుకు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తక్కల్లపల్లి రాజేశ్వరరావు, చిలుక విజయ రావు, గోరంట్ల బలరాములు, బొజ్జపల్లి సుభాష్, అంజిరెడ్డి, యుగంధర్ రెడ్డి, రడపాక ప్రదీప్, తౌటి రాజేశ్వర్ రెడ్డి, ఆరోగ్యం పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ లో చేరిన జిల్లా సందీప్



**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఐవీఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు, సామాజికవేత్త జిల్లా సందీప్ జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు గుర్రపు బాలరాజు ,జంగిటి సిద్ధులు, హరికృష్ణ, విజయభాస్కర్, వేముల భద్రయ్య, దేవరకొండ మల్లేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, బాలకిషన్ గౌడ్, జంగిటి విద్యనాథ్ , దిడిగా రమేష్, మల్లవరం అరవింద్ రెడ్డి, ఎద్దు హరీష్, మహాత్మ చారి, దాచేపల్లి నర్సింగరావు, మాసాపేట రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పడమటికేశ్వపూర్‌లో..**

కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన అరుగొండ పరుశరాములు, జంగిటి విద్యానాథ్, చల్లా సంతోష్ రెడ్డి, ఏరోళ్ల నరసింహయాదవ్ ఆధ్వర్యం లో గంగనబోయిన సుధాకర్, గంగానబోయిన కనకయ్య, గంగాధర్, ఎర్రోళ్ల బాబు, బోడబెల్లి బాలనరసయ్య, గుజకుంట మల్లేశం, ఎర్రోళ్ల కిషన్, తప్పుడు మల్లయ్య, ఎర్రోళ్ల కిషన్, ఘర్నాపల్లి నరేష్, వాడాల బిక్షపతి, పోలోజు శ్రీనివాస్ చారి, కార్తీక్, బోడబెల్లి బాలయ్య, కొమ్ము ఇస్తారీ, ఎర్రోళ్ల చంద్రం, శ్రీనివాస్ రెడ్డి చేరారు.

Local News

# ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

## జిల్లా వైద్యాధికారి హరీశ్ రాజ్



**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా:** ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలు జరగాలని ఆ దిశగా సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్యాధికారి హరీశ్ రాజ్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలోని యు పి హెచ్ సి లో సోమవారం జఫర్గడ్, ఘన్పూర్, కూనూరు, తాటికొండ, ఇప్పగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వసతులు, సిబ్బంది ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగే విధంగా సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయా ఆసుపత్రుల నెలవారి టార్గెట్లను పరిశీలించారు. సమావేశంలో డిఐఓ మహేందర్, డిసిహెచ్ఎస్ సుగుణాకర్ రాజు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సుధీర్, వైద్యాధికారులు సంధ్యారాణి, శంకర్, అశోక్, కరుణాకర్ రాజు, జనార్ధన్, ప్రసన్న కుమార్, జ్యోతి, ఇంజమ్మ, కుశాలి, సుమన్ సిహెచ్ఓ సాంబయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చామల గెలుపే లక్ష్యం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తమ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గోపాల్ నగర్, చిన్నరామన్ చెర్ల గ్రామాలలో కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నగత్ గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నగేష్ , చిన్నరామన్ చర్ల గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, జనగం జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి పాల్గొన్నారు.





## 8 వరకే పోస్టల్ బ్యాలెట్ గడువు

**జనగామ, మన చౌరాస్తా:** పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే గడువు ఈ నెల 8వ తేదీ వరకే ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భారత ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు ఈనెల 3 నుంచి 8 వరకు గడువు విధించినట్లు కలెక్టర్ సోమవారం పేర్కొన్నారు. అందులో భాగంగా జిల్లాలోని నియోజకవర్గం కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5వ తేదీ వరకు పోలైన ఓట్లను వివరిస్తూ... జనగామ నియోజకవర్గం లో 232, ఘన్పూర్ స్టేషన్ నియోజకవర్గంలో 447 పాలకుర్తి నియోజకవర్గంలో 271 ఓట్లు పోలవ్వగా మొత్తం 950 పోస్టల్ బ్యాలెట్ లను వయోవృద్ధులు, దివ్యంగులు, ఎస్సెన్షియల్ సేవల వారు 12 డి క్రింద వినియోగించుకున్నట్లు కలెక్టర్ వివరించారు. 12 ఫామ్ పోస్టల్ బ్యాలెట్ కింద ఇప్పటి వరకు ఇతర జిల్లాల నుంచి 276 ఓట్లు పోలైనట్టు తెలిపారు.

www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మదన్

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా:** జనగామ జిల్లా చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన బానోత్ మదన్ నాయక్ ను మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర ప్రకటించారు. ఈ సందర్భంగా మదన్ నాయక్ మాట్లాడుతూ గత పది ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్న తనకు ఈ అవకాశం కల్పించిన ఇందిర, ఎమ్మెల్యే శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకు కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతంలో సహకరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్, మామిడాల లింగారెడ్డి, ఊమ్లా నాయక్, తౌటి సునీల్, తీగల మహేందర్, దుర్గేష్, మామిడాల యాదవ రెడ్డి, రమేష్ నాయక్, రామ్ లాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు.